# స్వచ్ఛ విశాఖ

## జిల్లాకు ఏడు పురస్కారాలు



ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం, ఈనాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ అవార్డుల్లో విశాఖ నగరం, జిల్లాకు ఏడు పురస్కారాలు దక్కాయి. ఇందులో విశాఖ నగరాన్ని మూడు పురస్కారాలు వరించగా, గ్రామీణ ప్రాంతాలకు నాలుగు లభించాయి. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ ఆధ్వర్యంలో తిరుపతి లోని మహతి కళాక్షేత్రంలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో ...మిగతా 7లో

# స్వచ్ఛ విశాఖ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అవార్డులు అందజేశారు. విశాఖకు ఉత్తమ నగరం, ఉత్తమ పర్యాటక ప్రాంతం, ఉత్తమ పబ్లిక్ టాయిలెట్ పురస్కారాలు లభించాయి. విశాఖ నగరానికి ప్రకటించిన అవార్డులను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ స్వీకరించారు. చోడవరం మండలం గజపతినగరం, గవర జగన్నాథపురం పంచాయతీలు, ఆనందపురం మండలం వేములవలస పంచాయతీలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా ఎంపికయ్యాయి. ఎలమంచిలి పురపాలక సంఘం పరిధిలోని రెండో వార్డు (కొత్తపాలెం) రాష్ట్రంలోనే అత్యుత్తమ వార్డుగా ఎంపికైంది. రాష్ట్రంలోని మొత్తం 3451 వార్డులతో పోటీపడి ఈ వార్డు అగ్రస్థానం దక్కించుకోవడం విశేషం.